# అంత సీనేం లేదు!

-ఇమంది రామారావు



ఆమె నవ్వితే వెన్నెల్లా వుంటుంది.

ఆమె మాట్లాడితే తీయగా...

హాయిగా...నిముషాలు, గంటలు, రోజులు తెలీకుండా పోతాయి.


ఆమె రెప్పార్పకుండా చూస్తున్నప్పుడు ఆ కళ్లల్లో వెయ్యివోల్టులు విద్యుత్తు వెలుగుతున్నట్లనిపిస్తుంది. అజంతా శిల్పమని చెప్పి ఆమె అందాన్ని కించపరచలేంగానీ బ్రహ్మదేవుడు మోహంతో ఒక అందమైన స్త్రీకి రూపకల్పన చేసి సరస్వతీదేవికి భయపడి ప్రాణంపోసి భూలోకంలో వొదిలి పెట్టాడేమో అనిపిస్తుంది.

అందగత్తెకు కావలసినంత పొడవు.

తేనెలారబోసుకున్న పెదవులు, ఎంతటి మగసిరినైనా సవాల్ చేసే ఎద సంపద, సన్నటి నడుం, అంతలోనే వీరావేశంతో విగ్రహించే ఎత్తయిన పిరుదులు... అరటిబోదెల్లాంటి తొడలు, మోకాలి కింద కన్పించే బలమైన పిక్కలు. ఈ వర్ణనంతా విన్న తర్వాత ఆమె వయసు టీన్స్‌లోనే వుంటుందని ఇట్టే పసిగట్టేశారు కదూ.


నవరసాల్లో శృంగారానిది మొదటిస్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయలేని బంధం గల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలి గాని, మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

అడల్ట్స్ ఓన్లీ కథ



అక్కడే పప్పులో కాలేశారు.

ఆమె వయసు నాలుగు పదులు దాటి అయిదో దశకంలోకి అడుగుపెట్టింది. ఆమెను తెలుసున్నవారంతా డేరింగ్ లేడీ అంటారు. ఆమె అంటే భయపడేవాళ్లు 'డేరింగ్ డెవిల్' అంటారు. ఆమె దగ్గర చదువుకుంటున్న వాళ్లంతా మాడమ్ అంటారు. ఆమె పేరు స్వరూప. సార్థక నామధేయురాలు. భర్త కాలం చేసారు. స్వరూపకి ఒక్కతే కూతురు. పెళ్లయి అత్తారింటికి వెళ్లిపోయింది. సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాటు. ట్యూషన్లు చెబుతుంది.




స్వరూప ట్యూషను చెప్పిందంటే పాసయ్యి తీరాల్సిందే. అంత గొప్పగా చెబుతుంది. ఫీజు కూడా స్పెన్సర్ ఫీజు. ఆమెకు తగ్గ స్థాయిలోనే వుంటుంది. నేను బిఏ సింగిల్ సిటింగ్‌లో రాసాను. రిజల్ట్సు వచ్చాయి. పాసయ్యాను. నా ఆనందానికి అవధుల్లేవు. పరుగులాంటి నడకతో మాడమ్‌గారిల్లు చేరేను.

''మాడమ్! నేను పాసయ్యాను'' అన్నను రొప్పుతూ.

స్వరూప మాడమ్ మాక్సీలో వుంది. పల్చటి క్లాత్.

కొత్తగా వుంది మాడమ్‌ని చూస్తుంటే.

''మాడమ్! నేను పాసయ్యాను''

''కంగ్రాట్స్!'' తీయగా అంది. చిరునవ్వుతో ఆ నవ్వే నన్ను పిచ్చెక్కిస్తుంది. ఆ నవ్వే నన్ను మంత్రముగ్ధుడ్ని చేస్తుంది. ఆ నవ్వే ఏవో లోకాలకు తీసుకుపోతుంది.

''మార్కులెన్నొచ్చాయి?'' నిశ్శబ్దాన్ని చీలుస్తూ అడిగింది కుతూహలంగా ముందుకు జరుగుతూ.

''యూనివర్శిటీ నుంచి అఫీషియల్ ఇన్‌ఫర్మేషను ఇది. మార్కుల వివరాలు ఇంకా తెలీవు'' అన్నాను.

''అలా నిలబడే వున్నావ్. కూర్చో'' కుర్చీ చూపించింది.

అప్రయత్నంగా కూర్చున్నాను. నా తత్తరపాటుకు కిసుక్కున నవ్వింది. నవ్వినప్పుడు వక్షద్వయాల కదలిక, కవ్వింతగా రెచ్చగొట్టింది నన్ను.

''వూ... ఎంఏకి ప్రిపేర్ అవుతావా?'

''అమ్మో! ఎంఏనా. వొద్దండీ. డిగ్రీ వొచ్చింది మీ దయవలన చాలు. ఈ తృప్తి నాకు మిగలనివ్వండి చాలు.''

''అంత అల్ప సంతోషివా?'' ముందుకు జరుగుతూ అడిగింది.

మాక్సీలోంచి బంగారు ఛాయలో ఉన్న ఆమె ఎద సంపద తొంగి చూసింది అర్ధనగ్నంగా.

నాలో ఎక్కడ్నుంచో వేడి రాజుకుంటుంది.

''చెప్పు... కాఫీయా? కూల్‌డ్రింకా!'' భుజంమీద చరుస్తూ అడిగింది మాడమ్. అయస్కాంతంలా వున్నాయి ఆమె చేతులు. వెన్నులోంచి వొణుకు బయల్దేరింది.

''అరెరె...అదేంటి అలా వణికిపోతు న్నావు. ఫేన్ ఆఫ్ చేయనా?'' గోముగా అడిగింది. ఎంత మత్తుగా వుంది ఆమె గొంతు.

''నోనో... ఫరవాలేదు. వుంచండి వుంచండి'' అన్నాను తడబడుతూ.

''ఊ... చెప్పు. కాఫీయా కూల్‌డ్రింకా?'' లేవబోతూ సగం వంగి నా కళ్లల్లోకి చూస్తూ అడిగింది.

''ఏం వద్దు...ఏం వద్దు'' తడబడ్డాను.

''మరేం కావాలి'' తీయగా అడిగింది 'ఏం' అనే పదాన్ని ప్రెస్ చేస్తూ.

''మీరు'' అని పెదవుల చివరికంటూ వచ్చేసింది. అయ్యో... ఇంకేమైనా వుందా. అసలే డేరింగ్ డెవిల్. పేగులు చీరి జంధ్యం వేసేసుకుంటుంది. మరెందుకలా కవ్విస్తుంది. ట్యూషన్‌లో జాయిన్ అయినప్పటి నుంచి గమనిస్తూనే వున్నాను. నేనంటే ఒక ప్రత్యేకమయిన శ్రద్ధ. ఒక్కోసారి రాత్రి పది పదకొండు గంటలయినా నాకర్థమయ్యింది అని నేను కన్‌ఫర్మ్‌డ్‌గా చెప్పేటంతవరకూ విడిచిపెట్టేదికాదు. ఒకోసారి రాత్రిళ్లు అక్కడే పడుకోమని చెప్పేది. ఒకరోజు యాదృచ్ఛికంగా ఆమె నగ్న సౌందర్యాన్ని కళ్లారా చూసాను. ఇంతటి గొప్ప అందాన్ని అనుభవించలేని మానవ జన్మ వృథా అనిపించింది. ఆమెను అనుభవించాక ఆమె నా ప్రాణాలు తీసినా, పోలీసులకు అప్పగించినా, ఏం చేసినా హాయిగా ఆ శిక్షను అనుభవించవచ్చు. కానీ ఆమెను దగ్గరగా, అతి సన్నిహితంగా చూస్తూ మౌనంగా వుండటమే నరకమనిపించింది.

''నాకేంవద్దు. ఇంటికి వెళతాను'' అన్నాను. సాధ్యమయినంత తొందరగా అక్కడ్నుంచి బయట పడదామనిపించింది.

''వెళుదువుగానీ కూర్చో. ఇంత శుభవార్త చెప్పి గురుదక్షిణ ఏదీ ఇవ్వకుండా ఇంటికి పారిపోతానంటావేంటి?'' కవ్వింపుగా అంది.

స్వరూప మాట్లాడుతుంటే గలగలా పారే సెలయేరులా గుర్తుకొస్తుంది. టీవీలో వీ ఛానల్ వస్తోంది. అప్రయత్నంగా దృష్టి సారించాను. అగ్నికి ఆజ్యం తోడయ్యినట్లుంది. నా ఒళ్లంతా సలసలా కాగిపోతోంది. బుల్లితెర మీద ఆడమగల అంగాంగ సౌందర్యం. స్త్రీ పురుషుల కామకేళి. నిర్విఘ్నంగా జరుగుతోంది. పిచ్చిగా పెనవేసుకుంటున్నారు. రెచ్చిపోతున్నారు. ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్లనిపించింది.

స్వరూపలో ఏమాత్రం చలనం లేదు. నగ్నంగా ఆడమగ నృత్యం చేస్తున్నారు. క్రిందా మీదా పడి దొర్లుతున్నారు. కేరింతలు కొడుతున్నారు. అయినా సరే. ఏదో సహజసిద్ధమయిన దృశ్యాన్ని చూస్తున్నట్లుగానే ఫీలయ్యింది. నావరకూ ముచ్చెమటలు పడుతున్నాయి. నేనూ నా 'కోరిక' బయటపడకుండా వుండటానికి ప్రయత్నం చేసాను. కానీ ఎక్కడో అలజడి. ఏదో కావాలి.

తడి ఆరని ఆమె పెదవుల్ని అలాగే అదిమిపట్టి జుర్రుకోవాలి. పత్తిపువ్వుల్లా వెలిగిపోతున్న ఆమె కళ్లను అలాగే ముద్దులతో తడిపెయ్యాలి. నీళ్లు గుటకవేస్తే అందంగా జారినట్లుగుపించే ఆమె గొంతుమీద తనివి తీరా ముద్దులు పెట్టేసుకోవాలి. ఆ తర్వాత ... ఆమె ఎద సంపదని ...తృప్తిగా...

''టీవీ కట్టేయనా?'' తనే అడిగింది.

సమాధానం చెప్పడానికి గొంతులో తడారిపోయింది.

టీవీ ఆఫ్ చేసింది.

''వూ... ఇంతకూ చెప్పావుకాదు. హాటా... కూలా?''

''ఏదో ఒకటి ఇవ్వండి'' అన్నాను కంగారుగా.

''ఏం ఇవ్వను'' అంది పెదవుల్ని ముద్దుగా 'ముద్దు' అందిస్తున్నట్లు కదుపుతూ.

''అదే...అదే కావాలి'' అన్నాను.

''అదే అంటే''

## A జోక్స్

### ఆపరేషన్

''ఇన్నాళ్ళూ నీతో పార్కులకి సినిమాలకి తిరిగిన గోవిందం నువ్వు గర్భవతివని తెలియగానే పెళ్లి చేసుకోనన్నాడా ఎందుకని?'' కోపంగా అడిగాడు తండ్రి.

''ఆయన రెండేళ్ల క్రితమే ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకొన్నాడట'' చెప్పింది తాయారు.

''???''

-కలవర్తి సత్యం (ఏలూరు)

### శోభనం

''ఏమేలతా! శోభనం వాళ్ళింట్లో జరగాలని మీ ఆయన, మీ ఇంట్లో జరగాలని నువ్వు పోట్లాడుకున్నారట. ఇంతకీ శోభనం ఎక్కడ జరిగింది?''

''వాళ్ళింట్లో ఆయనకి, మా ఇంట్లో నాకూ జరిగిందిలే''

-తిరుమలరాజా రఘువర్మ (దేవుపల్లి)

''అదే...అదే కాఫీ... కాదు కూల్‌డ్రింక్... కాదు కాఫీ''

''ప్చ్... ఎందుకా కంగారు. నిన్నేం...'' అంటూ ఆగిపోయింది. కిచెన్ రూమ్‌లోకి నడిచి క్షణంలో కాఫీ తీసుకొచ్చింది. స్వరూప చేతి కాఫీకో ప్రత్యేకత వుంది. ఎంజాయ్ చేస్తూ తాగవచ్చు. అసలు కాఫీ అంటే స్వరూప చేస్తేనే! అనిపిస్తుంది. వేడి కాఫీ గడగడా తాగేసాను.

''నేను శలవు తీసుకుంటానండీ'' అన్నాను.

''ఏం అర్జంటా?''

''ఊహూ... లేదు... వెళితే బావుంటుందని'' నసిగాను. కిసుక్కున నవ్వింది. ఆ నవ్వు నన్ను పిచ్చెక్కిస్తుంది.

''అంత పిరికివాడివేంటయ్యా బాబూ. పేద్ద తెలివైనవాడిలా ఫోజు పెడతావు. ఈమాత్రం దానికేనా. కాస్సేపు కబుర్లు చెప్పు. నిన్ను ఎప్పుడు విడిచిపెట్టాలో నాకు తెలుసుగా'' అంది కాలుమీద కాలువేసి స్టయిల్‌గా కూర్చుంది.

అందంగా ఆమె కాలిపిక్కలు కవ్విస్తున్నాయి. ముందుకు వంగి ''ఏదయినా మంచి పాట పాడు'' అంది.

''మీరే పాడండి. బావుంటుంది'' అన్నాను.

''ఎప్పుడూ నేనేనా? నువ్వెప్పుడు పాడతావు?''

''నేను పాడితే గాడిదలు వస్తాయి. కుక్కలు పారిపోతాయి. పందికొక్కులు పోట్లాడుకుంటున్నట్టు వుంటుంది'' అన్నాను.

అప్రయత్నంగా నవ్వింది స్వరూప.

మళ్లీ అదే పులకింత. అదే కవ్వింత.

ప్రవరాఖ్యుడిలాంటి మగాడ్నయినా సవాల్ చేసే జాణతనం ఆమెలో వుంది అనిపించింది.

''ఏ పాట పాడను?'' దగ్గరగా జరుగుతూ అడిగింది. మల్లెల గుభాళింపు ఆమె శరీరంలోంచి మత్తుగా పరిమళిస్తోంది. తనివితీరా పీల్చుకున్నాను.

''ఏమిటది?''

''మీ శరీరంలోంచి వస్తున్న పరిమళం''

''అంత బావుందా?''

అవునన్నట్లు తలూపాను.

''సరిగ్గా కూర్చో. అలా ముళ్లకంప మీద కూర్చున్నట్లు కూర్చుంటావెందుకు? అనీజీగా వుందా?''

''ఊహూ అదేంలేదు. హాపీగా వుంది. చాలా...చాలా హాపీగా వుంది'' అన్నాను.

''దట్స్ గుడ్. రాముడు మంచిబాలుడిలా కూర్చోవాలి. ఇప్పుడు చెప్పు.''

''ఏం పాట పాడను?''

''మీకు నచ్చిన పాట''

స్వరూప గొంతు సవరించుకుంది.

నేను తృప్తిగా కళ్లు మూసుకున్నాను.

'తెల్లవారనీకూ ఈ రేయినీ
తీరిపోనీకూ ఈ తీయనీ హాయినీ' అంది.

ఎంచక్కా అంది. ఆ దేవుడికి పిచ్చెక్కి అన్ని టాలెంట్సూ ఈవిడగారిలోనే దాచిపెట్టాలా? కాస్సేపు స్వరూప మాడమ్ మీద అసూయ కలిగింది.

''వూ! చరణం చెప్పు'' అంది గోముగా.

'నీ కురులే చీకటులై కప్పివేయనీ
ఆ చీకటిలోనే పగలు రేయి ఒకటైపోనీ
నీ వలపు వాన కురిసి కురిసి తడిచిపోనీ
తడియారని హృదయంలో మొలకలెత్తనీ''

''ఆత్రేయగారు ఎంత గొప్పగా రాశారో చూసారా''

''రియల్లీ ఫెంటాస్టిక్. నువ్వూ బాగానే పాడతావే. గొంతు క్లియర్ క్లియర్‌గా చేసుకుని ఫ్రీగా పాడు. బావుంటుంది'' కాంప్లిమెంట్ పే చేసింది స్వరూప.

''ఈ పాటలో మాటల్లో స్త్రీ పురుషుల సంగమం జరిగితే ఎంత బావుంటుంది?'' తనే కదిలించింది.

''ఈ పాటలాగే తీయగా వుంటుంది''

''అయితే మొదలుపెట్టు'' అంది మరింత ముందుకు జరిగి. ఆమె శరీరం నా శరీరానికి తాకుతుంది. ఆగలేని మైకం.

''ఏమిటి?''

''ఏది మొదలుపెట్టాలనిపిస్తే అది''

''మిమ్మల్ని ఓ కోరిక కోరుతాను. మీకిష్టమైతే ఓకే అనండి. ఇష్టం లేకపోతే లేచి మీ గదిలోకి వెళ్లిపోండి'' అన్నాను.

నా కళ్లల్లోకి పరీక్షగా చూసింది.

నా కళ్లల్లో కోరిక కుబుసం విడిచి బుస కొడుతోంది.

''చెప్పు!'' అగ్గి సెగలా వుంది ఆమె నిట్టూర్పు.

''మీరు...మీరు''

''ఊ...మీరు?''

''మీరు నాక్కావాలి. ఐ వాంట్ యూ'' అంటూ కదలనివ్వకుండా గాఢంగా కౌగలించుకున్నాను. అంతే!

## రాజధానిలో ఫ్లవర్ గార్డెన్స్



పువ్వులంటే యిష్టపడని వారెవరు? అందమైన పువ్వును చూసినవారికి 'ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫర్ ఎవర్' అనే ఆంగ్లోక్తి స్ఫురణకు వస్తుంది. పెరట్లో కూరగాయలు పండించే వారు కొందరైతే, చాలా యిళ్ళల్లో మనకు పూల కుండీలు దర్శనమిస్తాయి. పువ్వుల ను మగువలు సిగల్లో అలంకరించుకోవడం మనమెరిగిన విషయమయితే భగవంతుని పూజకు మాత్రమే అవి సృజన చేయబడ్డాయని భక్తుల విశ్వాసం!

భారతదేశమందంతటా వ్యాపించివున్న వివిధ పూదోటలలో రుతుబద్ధంగా పువ్వులు కనిపిస్తాయి. పూదోటల సాంప్రదాయం మనకు మొగలురాజుల కాలం నుంచి సంక్రమించిందేమో అనిపిస్తుంది. ఈ పూదోటలు ఫ్లవర్ బెడ్స్‌తోను, నీటి ఫౌంటెనేలతోను, అలరారుతూ వుంటాయి.

ఉదయపూర్‌లోని ''సహేలియోంకీ బరీ'' గార్డెన్‌లో పద్మంలోంచి నీరు వెదజల్లే ఫౌంటెన్‌లు, చలువరాతి ఏనుగుబొమ్మలు కనిపిస్తాయి. కాగా న్యూఢిల్లీలోని ''ప్రెసిడెన్షియల్ గార్డెన్స్'' 15 ఎకరాల స్థలంలో వ్యాపించి వుండగా అక్కడ అలంకార ప్రాయమైన వృక్షాలు, సెలయేళ్ళు, ఫౌంటెన్లతో కనువిందు చేస్తాయి.

మొగలు ప్రభువు షాజహాన్ తన ముద్దుల భార్య కోసం అందమైన గోరీ నిర్మాణం కావించాడు. అదే, తాజ్‌మహల్ కట్టడంలో నిక్షిప్తమైవున్న 'ముంతాజ్ మహల్' సమాధి. ఈరకమైన కట్టడాలన్నీ చక్కగా అలరారే పూదోటలు కలిగివున్నాయి. ఈ సంప్రదాయం గోరీలకే పరిమితం కాలేదు. స్టార్ హోటల్స్ ఆవరణల్లో పెంచి నిర్వహిస్తున్న అందమైన గార్డెన్లు సందర్శకుని విశేషానుభూతికి ఆలవాలం చేస్తున్నాయి. అలాంటి కొన్ని గార్డెన్లలో కొన్ని దేశ రాజధాని ఢిల్లీలో వున్నాయి. అవి నెహ్రూ గార్డెన్స్, ''పింజార్ గార్డెన్స్'', ''తల్‌కా తారా గార్డెన్స్'' మొదలగునవి. సమీపంలోని ఆగ్రాలో ''తాజమహల్ గార్డెన్స్'' యాత్రికులకు కనువిందు చేస్తాయి.

-గోపాలుని రఘుపతిరావు★

ఇంతకాలం కన్పించిన ఆమె ఎద సంపద మన్మథ బాణంలా గుండెల్లో గుచ్చుకుంది. ఆమె ప్రతిఘటించలేదు. సహకరించలేదు. అచేతనంగా వుండిపోయింది. ఒణుకుతున్న ఆమె పెదవుల్ని అందుకున్నాను.

జుంటి తేనెలు జుర్రుకోవడం అంటే ఇదే కాబోలు. ఎంత తీయగా వుంది ఆమె అధరామృతం.

అప్రయత్నంగా ఆమె నన్ను ఆమె గుండెకేసి హత్తుకుంది.

నాలో అణువణువూ రక్తం సలసల కాగిపోతోంది. ఆమెలో కలిసిపోవాలని ఆత్రం... కలసి కరిగిపోవాలన్న తపన.




మత్తుగా అయిపోయాయి ఆమె కళ్లు. ఎంత ముద్దొస్తున్నాయవి? గాఢంగా ముద్దు పెట్టుకున్నాను. మత్తుగా మూల్గింది.

''ఏవండీ?''


కిలకిలా నవ్వు వినిపించింది.
అదే నవ్వు... అదే నవ్వు. నన్నేదో ఉన్మాదం లోకి తోసివేసింది. మళ్లీ అదే నవ్వు.
నా ఉనికిని నాకు తెలియజేసింది. కళ్లు తెరిచి చూసాను. ఇదంతా కలా?
''కలగంటున్నావా?'' కిలకిలా నవ్వుతూ నే అడిగింది.
''అవును... కల... కాదు నిజం. ఊహూ కల''


''ఊ''

''ఎలా వుంది?''

''...''

''ఇలా మీలో సగమై మీరే జగమై నా ప్రాణాలు పోయినా హాయిగానే వుంటుంది'' అన్నాను.

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు లయబద్ధంగా నన్నూ, నా మగతనాన్ని సవాల్ చేస్తున్నాయి. ఇద్దరి మధ్య నిశ్శబ్ద సంగీతం.

క్షణాలు... నిముషాలు... మమైక్య ప్రపంచంలో రసగంగలో ఎగసిపడుతుండగా దొర్లిపోయాయి.

నాలో కట్టలు త్రెంచుకు ప్రవహించిన కోరికల్ని ఆమెలో కలసి కరిగిపోయి ఇద్దరం తడిచి ముద్దయిపోయాం.

ఒక్కక్షణం స్తబ్దత.

నాలో అపాదమస్తకం కంపనం బయలుదేరింది.

''మాడమ్... నేను తప్పు చేసాను. నేను పాపం చేసాను. నేను తప్పు చేసాను మాడమ్. నన్ను ...నన్ను శిక్షించండి. నేను పాపం చేసాను... నేను పాపం చేసాను '' నాభిలోంచి వస్తోంది ఏడుపు నాకు.

కిలకిలా నవ్వు వినిపించింది.

అదే నవ్వు... అదే నవ్వు. నన్నేదో ఉన్మాదంలోకి తోసివేసింది. మళ్లీ అదే నవ్వు. నా ఉనికిని నాకు తెలియజేసింది. కళ్లు తెరిచి చూసాను. ఇదంతా కలా?

''కలగంటున్నావా?'' కిలకిలా నవ్వుతూనే అడిగింది.

''అవును... కల... కాదు నిజం. ఊహూ కల''

''కలలో ఏమయింది?''

''నేను తప్పు చేసాను. పాపం చేసాను.. నా పాపానికి నిష్కృతిలేదు'' అన్నాను భయంతో వొణికిపోతూ.

''అంత సీనేం లేదులే'' అంది మళ్లీ కిసుక్కున నవ్వి.

''అంటే?''

''చూడు మైడియర్! నాకు జీవితంలో ఏ బరువుబాధ్యతలూ లేవు. ఉన్న బాధ్యత మా అమ్మాయి పెళ్లి. అది ఘనంగా జరిగిపోయింది. నాకు పెళ్లయిన ఎర్లీడేస్‌లోనే మావారు పోయారు. నేను సీతామహాసాధ్వినని చెప్పడంలేదు. అలాగని చిత్తకార్తె కుక్కని అంతకన్నా కాదు. నువ్వు నాకో మాటిస్తావా?'' అంటూ చేయి చాచింది.

నేనూ స్వరూపాగారి చేతిలో చెయ్యి వేసాను.

''గుడ్. నువ్వు ఎంఏ చదువుకోవాలి. మంచి ఉద్యోగం సంపాదించాలి. పెళ్లి చేసుకోవాలి. పిల్లాపాపలతో కళకళ్లాడాలి. సృష్టిలో కనిపించే ప్రతి అందాన్నీ తనివితీరా చూడ్డం తప్పుకాదు. తన సొంతం కావాలనుకోవడమే తప్పు. అలా తన సొంతం కానంతమాత్రంలో అపర దేవదాసు కానక్కర్లేదు. మజ్నూలా తిరగనక్కర్లేదు. మనిషిలా చచ్చేనంతవరకూ బ్రతకగలిగి తేచాలు. ఈ ప్రేమ, కామం అన్ని వట్టి ట్రాష్! అంత సీనేం లేదు! ఇదీ మనకవసరమయ్యే ఈ కథకు ముగింపు.

కానీ-

అంత సీనేం లేదు!

ముగింపు ఇలాగే వుండవలసిన అవసరం అంతకంటేలేదు.

మరి?

ఈ చరాచర భూప్రపంచంలో సృష్టికేళి ఎప్పుడు ప్రారంభమైందో, ఎలా ప్రారంభమైందో తెలీదుగానీ చీకటిలోనే ప్రారంభమయింది. చీకటిలోనే విశృంఖలంగా రాజ్యమేలుతోంది. ఒక ఆడ, ఒక మగ పరస్పర ఆకర్షణకు పరాకాష్ట సంగమం. ప్రతి మనిషి జీవన సమరంలో ఈ సంగమాలు ఏదో ఒక సందర్భంలో తప్పనిసరి. దానికి మసిపూసి, మారేడుకాయని చేసి, పాపం అని పేరు పెట్టి పాపాత్ములమవుతున్నాం. బ్రతికినంతకాలం జీవచ్ఛవాలుగానే బ్రతుకుతున్నాం.. ఇది ఈనాటి కథ.

అయితే అంత సీనేం లేదు.

ఆడమగలు ఒకరికొకరు మనస్ఫూర్తిగా కావాలనుకున్నప్పుడు ఆ కలయిక ద్వారా ఒకరికొకరు ప్రాబ్లమ్ కానప్పుడు ఆ స్త్రీ పురుషుల కలయికవలన ప్రపంచాలు కాలిపోనప్పుడు, సామ్రాజ్యాలు కాలిపోనప్పుడు, ఊహల్లో దగ్ధమయిపోయేదానికంటే, మానసిక వ్యభిచారం చేసేదానికంటే, మనసుతోపాటు తనువునూ పంచుకుంటే ఎవరికైనా అభ్యంతరం వుంటుందా?

అంత సీనేం లేదు అనుకుంటాను.

★



## గుర్తింపు

రాజేష్ ఖన్నాకి ఇన్నాళ్లకి మళ్లీ ఓ గుర్తింపు లభించింది. మరేం లేదు, బాలీవుడ్ నుంచి పిలుడు వచ్చింది నటించమని. అయితే హీరోగా కాదండోయ్, తండ్రిగా. రిషీ కపూర్ తొలిసారిగా దర్శకత్వం వహించబోయే చిత్రంలో హీరోగా నటిస్తున్న అక్షయ్ ఖన్నాకి తండ్రిగా రాజేష్ ఖన్నాని నటించమని రిషీ అడగడం, అందుకు రాజేష్ అంగీకరించడం కూడా జరిగినట్లు బాలీవుడ్ సమాచారం. ఇన్నాళ్లూ రాజకీయాలంటూ తిరిగినా రాజేష్‌కి పెద్దగా ఒరింగిదేమీ లేదు. ఇప్పుడు అలా ఖాళీగా ఎందుకు కూర్చోడం అని తిరిగి సినిమాల వైపు దృష్టి సారించినట్టు వున్నాడు రాజేష్. చూద్దాం 'తండ్రి' తెరపై ఎలా రాణిస్తాడో?

-జె.ఎం.